



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

సోమవారం | 1 డిసెంబర్ 2025

పేజీలు 8


# అప్పుడు తీపి... ఇప్పుడు చేదా




**- వలసవాదులకే పెత్తనం ఇస్తే భవిష్యత్తు ఏంటి?**

**-తంబళ్లపల్లి నియోజకవర్గంలో పదవులపై తెలుగు తమ్ముళ్ల ఆవేదన**

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నానా ఇబ్బందులు పడుతూ పార్టీని ముందుకు నడిపించి అప్పుడు పార్టీకి మూల స్తంభంగా నిలిచిన నాయకులు నేడు చేదయ్యారని, వలసవాదులు తీపియ్యారని తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నామినేటెడ్ పదవుల్లోనూ, పార్టీ పదవుల్లోనూ తెలుగుదేశానికి వెన్నుదన్నుగా నిలిచిన వారికి కాకుండా ఇతర పార్టీలను మించిన వచ్చిన వారికి ఆర్థిక స్తోమతను చూసి అంటగట్టడం ఏమిటని, తాము తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు పడే అప్పులు చేసి మరి పార్టీ కోసం కష్టపడ్డామని, అధికారంలోకి వచ్చాక తమకు ఆర్థిక స్తోమత లేదని, కార్యక్రమాలు నిర్వహించలేరని చెబుతూ గతంలో అధికార పార్టీలో ఉన్నవారు, నేడు పార్టీ మారి వచ్చిన వారికి పార్టీ ప్రతినిధులు అవకాశమిచ్చే పరిస్థితులు చూస్తుంటే చాలా బాధాకరమని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో బలమైన వైసీపీ వారిని కొన్ని ఆర్థికంగా ఇబ్బందులు పడితే ఆదుకోవడం మానీ కష్టపడ్డ వారిని పక్కన పెట్టేలా ప్రణాళికలు రూపొందించడం బాధాకరమని తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పార్టీ పదవులు,నామినేటెడ్ పదవులలో ఆర్థిక విషయాలను బేరిజు వేసుకుంటూ తెలుగుదేశం పార్టీ పెద్దలకు మధ్యవర్తులుగా ఉన్న వారు నిజమైన టిడిపి కార్యకర్తలకు అవకాశం ఇవ్వకుండా వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలు వస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ సంస్థాగత పదవుల ఎన్నికలకు వచ్చిన పరిశీలకుల్లో కొంతమంది పదవుల పందేరం ఆడుతున్నారు.ప్రతిపక్షంలో పనిచేయకుండా వ్యాపారాల్లో,లోపాయికారి ఒప్పందాల్లో నిమగ్నమైన కొంతమంది ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీ జండా పట్టకుండా ఇప్పుడు అధికారం వచ్చిందన్న సమయంలో ఖద్దరు చొక్కాలతో, కార్లతో మిగతా 2లో




# నేడు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**- జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు జి.వెంకటరమణ పిలుపు**



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు నేడు అనగా సోమవారం పెద్దమండ్యం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ నాయక్, గ్రామకార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, గ్రామ ప్రధాన కార్యదర్శి కె.చిన్న రెడ్డిబాషా,యూనిట్ ఇంచార్జ్ బిక్కా మధుకర్ యాదవ్ పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంక్షేమానికి అహర్నిశలు శ్రమించిన నాయకుడు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ అని కొనియాడారు.ఆయన జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించబోతున్నట్లు వారు తెలిపారు. మిగతా 2లో

# వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలి

**-హెచ్‌పి పెట్రోల్ బంక్ ప్రారంభించిన చమర్తి**

**వీరబల్లి,మేజర్ న్యూస్:** వాహనదారులకు మెరుగైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలియజేశారు. ఆదివారం వీరబల్లి మండలం తాటి గుంటపల్లి గ్రామ పంచాయతీ రాయచోటి మరియు రాజంపేట రహదారి నందు సీతంపేట దగ్గర హెచ్‌పి పెట్రోల్ బంక్ యజమాని కొండూరు నాగరాజు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు అక్కడకు విచ్చేసిన చమర్తికి ఘన స్వాగతం పలికారు. అనంతరం హెచ్. పి నూతన పెట్రోల్ బంకును రిబ్బన్ కట్ చేసి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయచోటి రాజంపేట సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా దగ్గరలో ఉన్న మిగతా 2లో






# ఉరుసు కార్యక్రమానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

**నందలూరు,మేజర్ న్యూస్:** మత సామరస్యానికి ఉరుసు ప్రతికగా నిలుస్తుందని,ప్రతి సంవత్సరం ప్రజలు మరియు దర్గా కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఉరుసు నిర్వహించడం అభినందనీయమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఆదివారం నందలూరు మండలం టంగుటూరు గ్రామం నందు మిగతా 2లో

## నేడు మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ జన్మదిన వేడుకలు

**(మొదటి పేజీ తరువాయి)**పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ కటింగ్,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## దిత్వా తుఫాను నేపథ్యంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం తాత్కాలిక రద్దు

### -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి,మేజర్ న్యూస్:** నేడు సోమవారం జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని దిత్వా తుఫాను నేపథ్యంలో తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి.. స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు.. జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను Meekosam.aP.GOV.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వారు నమోదు చేసుకున్న అర్జీలు మరియు వాటి యొక్క పరిష్కార స్థితి గురించి సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 కి నేరుగా సంప్రదించగలరని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## హైదరాబాద్ చెన్నై ప్రధాన రహదారిలో భారీ వాహనం బోల్తా



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం హైదరాబాద్ ,చెన్నై ప్రధాన జాతీయ రహదారి పుల్లంపేట హైవే బైపాస్ రోడ్డు నందు రాజంపేట వైపు నుండి రైల్వేకోడూరు వైపు వస్తున్న భారీ వాహనం కడప వైపు నుండి రేణిగుంట వైపు వెళుతున్న భారీ వాహనం తుఫాను ప్రభావంతో అదుపుతప్పి బోల్తా పడింది. వర్షం కురుస్తుండడం రోడ్డు పకల ఉన్న అ గుంతలను అంచనా వేయకపోవడంతోనే ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు. పుల్లంపేట పోలీసులు ప్రమాదంపై ఆరా తీస్తున్నారు.

## ఎన్.ఓ పల్లెలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం

### - డ్రగ్స్,సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** మండలం ఎన్.ఓ పల్లెలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎన్.ఎస్.ఎస్. పి. ఓ వెంకటనరసయ్య ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన మరియు పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో చెట్లు నాటడానికి గుంతలు తవ్వడం జరిగింది.ఇందులో భాగంగా ఎన్.ఓ.పల్లె ప్రజలకు మరియుఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పి.ఓ వెంకటనరసయ్య, అధ్యాపకులు రవీంద్ర,వినాయకారెడ్డి,ఆంజనేయులు,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు





## వాహనదారులకు మెరుగైన సేవలు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి)** గ్రామాల ప్రజలకు వాహనదారులకు అందుబాటులో ఈ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామమని అలాగే రాయచోటి రాజంపేట మార్గమధ్యంలో పెట్రోల్ డీజిల్ దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు వాహనదారులకు ఈ పెట్రోల్ బంక్ చాలా ఉపయోగపడుతుందని, వాహనదారుల విషయంలో మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, వీరబల్లి సింగల్ విండో ప్రెసిడెంట్ అమరేశ్వర రాజు, బిజెపి నాయకులు మహేష్,, కొండూరు మహేష్, తాటిగుంటపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడు భాస్కరరాజు, మైనార్టీ నాయకులు దస్తగిరి, ఇబ్రహీం, ఖాదర్ బాషా, రెడ్డి భాష, మోదిన్, కొత్తపల్లి మహేష్, పలువురు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.







## ఉరుసు కార్యక్రమానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

**(మొదటి పేజీ తరువాయి)**పర్యటిస్తూ దర్గా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక ప్రార్ధనలు తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఉరుసు కార్యక్రమానికి జరుపుకొని తమ ఐక్యతను చాటుకున్నారని ఆయన కొనియాడారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన చమర్తి జగన్ మోహన్ రాజు గారికి పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ,దర్గా కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుడు తీపి,,, ఇప్పుడు చేదా

**(మొదటి పేజీ తరువాయి)** కొంతమంది పరిశీలకులను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండడం, వారి ప్రయత్నాలు పలిస్తుండడంతో ప్రతిపక్షములో ఉన్న 5 సంవత్సరాలు పార్టీకి అంకితభావంతో పనిచేసిన వారు ఇన్నాళ్లు కష్టపడింది దీని కోసమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తను అవమాన పరిచే విధంగా వీరి వ్యవహారశైలి ఉందనీ,దానికి కొంతమంది పరిశీలకులు వత్తాసు పలుకుతున్నారనీ, పరిశీలకుల పనితీరు ఎలావుందంటే గత ప్రతిపక్షంలో ధన,మాన,ప్రానాలు కోల్పోయినా పార్టీపట్ల నిబద్ధత గల వ్యక్తులను మీరు పార్టీ పదవులు అడుగుతున్నారు కదా మీకు ఆర్థిక స్తోమత ఉందా,మీకు కారుందా,మీరు బ్యానర్ లకు ఖర్చుపెట్టుకోగలరా? కార్యక్రమాలకు ఖర్చులు పెట్టుకోగలరా? అనే ఇలాంటి కించపరిచే విధంగా ప్రశ్నిస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీళ్లు పెట్టుకోవడం చూస్తుంటే పరిస్థితి ఏంటో అర్థమవుతుందనీ,గత ఐదు సంవత్సరాలు లోపాయికారి ఒప్పందాల్లో మునిగి తేలిన వారు ఈరోజు అన్నింటికీ ఎదురొడ్డుతారని, వారిని పరిశీలకులు వెనుకేసుకు రావడం భవిషత్తులో పార్టీ నాశనానికి దోహదపడేలా ఉందనీ,కష్టపడ్డ కార్యకర్త గతంలో అన్ని కోల్పోయి పనిచేస్తున్నప్పుడు ఇలాంటిప్రశ్నలు అడిగి ఉంటే ఈరోజు పార్టీ మనుగడ ఉండేదా అని ప్రశ్నిస్తున్నారు. క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్న కార్యకర్తకు అండగా నిలవాల్సిన తెలుగుదేశం పార్టీ అధిష్టానం కూడా ఇలాంటి పరిశీలకులకు స్వేచ్ఛనివ్వడం ఎంతవరకూ సబబు అని, ఇలాంటి వ్యవహారాలతో 2029 లో పార్టీ ఎలా ఎన్నికలకు వెళ్లగలదనీ,

ప్రతిపక్షములో ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తను ఆరోజు ఆర్థిక స్తోమత అడగని పార్టీ పెద్దలు ఈరోజు అడగడం చూస్తే రాబోయే రోజుల్లో పార్టీ మనుగడ కష్టమే అని అర్థమవుతోందనీ, పార్టీ జెండా మోసేందుకు టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎవరు ముందుకు రాని సమయంలో పనిచేసిన వారు నేడు పార్టీ కార్యక్రమాలకు ఖర్చుపెటలేరనే కారణంతో గతంలో వైసిపితో అంటకాగుతు భారీగా వెనకేసుకుని నేడు అదే హంగామా తో అధికార టీడీపీలో పెత్తనం చెలాయించేవారు తీపి అవ్వడంతో అసలైన తెలుగు తమ్ముళ్లు కష్టపడ్డందుకు తగిన శాస్తి జరిగింది అనుకుంటూ బహిరంగంగా బాధపడుతున్నారు. మరి చూడాలి కొత్త సరుకు చూసి పాతవారిని కాదనుకుంటే రేపు అధికారంలో ఉందా లేకున్నా వెంట ఉండే కార్యకర్త పార్టీపై నమ్మకం కోల్పోయే అవకాశం ఉంది.

# మదనపల్లి జిల్లా సాధనలో అందరి కృషి సమానమే

- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం
- అట్టహాసంగా జిల్లా సాధన విజయోత్సవ సభ
- ఉద్యమకారులకు ఘనమైన సన్మానం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చారిత్రాత్మకమైన మదనపల్లి జిల్లా సాధనలో అందరి కృషి సమానమేనని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం శ్రీకృష్ణ గ్రూప్స్ అధినేత మార్పూరి శశిధర్ రావు అధ్యక్షతన శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో మదనపల్లి జిల్లా సాధన విజయోత్సవ సభ అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కాగా నాలుగు నియోజకవర్గాల (మదనపల్లె, తంబళ్లపల్లి, పీలేరు,పుంగనూరు) నుండి జిల్లా ఉద్యమకారులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అన్ని అర్హతలు ఉన్న మదనపల్లిని జిల్లా చేయకుండా ఇక్కడి ప్రజలకు అన్యాయం చేసిందన్నారు.అయితే ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు మదనపల్లి జిల్లా ఆవశ్యకతను గుర్తించి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.ఆ మేరకు నూతన జిల్లాల ఏర్పాటుపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు మదనపల్లి జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలిపిందన్నారు.దీంతో మదనపల్లి ప్రాంత ప్రజల దశాబ్దాల నెరవేరిందన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన జరిగిందని,అందులో మదనపల్లెని జిల్లాగా ప్రకటించకపోవడంతో తెలుగుదేశం,జనసేన,బిజెపి,సిపిఐ,సిపిఎం,బాస్,విసికే,ప్రజా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు జిల్లా సాధన సమితి ఏర్పడి సుమారు 640 రోజులపాటు పోరాటాలు చేశాయని గుర్తుచేశారు.ఉద్యమాన్ని అణచివేసేందుకు వైసిపి కుట్రలు చేసిందని,చాలామందిపై అక్రమ కేసులు బనాయించిందని తెలిపారు. జిల్లా సాధనలో అలుపెరగడం పోరాటం చేసిన ఉద్యమకారులను సన్మానించడం గర్వంగా ఉందన్నారు.ఇదే స్ఫూర్తితో అందరూ సమిష్టిగా పనిచేసే మదనపల్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జ్ఞానాంబిక కళాశాలల అధినేత డాక్టర్ గురుప్రసాద్,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,విజయభారతి విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,ఏఎంసి చైర్మన్ జంగాల శివరాం,ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ఆర్.జే వెంకటేష్,ఆర్టీసీ 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి,పచ్చిపాల రామకృష్ణ ఆచారి,పీటీఎం శివప్రసాద్,వై.ఎస్ మణిరత్నం,డాక్టర్ యమలా సుదర్శనం,ఎమ్మార్పిఎస్ నరేంద్ర బాబు,జనసేన శ్రీరామ రామాంజనేయులు, దారం అనిత,పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ,ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి,చైతన్య సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్,కవితా రాణి,జంగాల వెంకటరమణ,టిడిపి సురేంద్ర యాదవ్,గుత్తికొండ త్యాగరాజు,బహుజన సేన శ్రీచందు,మార్పూరి నాగార్జున బాబు,సిపిఐ కృష్ణప్ప,మురళి,ప్రముఖ మోటివేషన్ స్పీకర్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





# పూర్తిస్థాయిలో నిండిన వేంపల్లి చెరువు

- సందర్శించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాలకు మదనపల్లె సమీపంలోని వేంపల్లి చెరువు పూర్తిస్థాయిలో నిండింది.ఇరిగేషన్ అధికారులు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదివారం వేంపల్లి చెరువునుసందర్శించారు.పదిరోజులుగా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నిండిన వేంపల్లి చెరువుకు టెంకాయలు కొట్టి పూజలు నిర్వహిం చారు.అనంతరం చెరువులోని నీటిని కాలువ ద్వారా రైతులు అందజేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమృద్ధి సమృద్ధిగా కురిసిన వర్షాలకు చెరువులు నిండుకు ఒడను తలపిస్తున్నాయని రైతులకు సమృద్ధిగా పంటలకు నీరు అందించే కార్యక్రమం రానున్న కాలంలో చేపట్టవచ్చునని తెలిపారు.చెరువు కింద ప్రాంతాలలో బోర్లు నీటి సామర్థ్యం పెరిగి పంటలకు సరిపడా నీరు అందించవచ్చునని తెలిపారు.అనంతరం వేంపల్లిలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి హాజరై రైతులతో ముచ్చటించారు.అన్నదాతల సంక్షేమానికి కూటం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి ఏడాది రూ.20 వేలు అందించి అండగా నిలుస్తోందని కొనియాడారు. రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రభుత్వ పథకాలను రైతులకు అందజేసు _న్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ తాజ్ మాస్రూర్,ఏవో నవీన్ కుమార్,టిడిపి నాయకులు జంగాల వెంకటరమణ,బైగారి రాజా నాయుడు,పసుపులేటి వినోద్ కుమార్,వేంపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఉద్యోగం.. సేవా ధర్మమా? దోపిడీ మార్గమా?"

- పైసా లేనిదే తలుపు తీయరా?
- ప్రజల గోసలకంటే లంచాలే ప్రాధాన్యమా?
- ధర్మం మరచి అధర్మమే ప్రథాణమా?



**వీరబల్లి మేజర్న్యూస్ :** ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని భావించేవారు. ఉద్యోగం కోసం చేసిన ప్రమాణం "ప్రజాసేవే నా ధర్మం" అని గట్టిగా పలికేది. కానీ కాలం మారింది. ఇప్పుడు చాలా చోట్ల ప్రజల సమ స్యల పరిష్కారం కంటే లంచాల లెక్కలు ముఖ్యం అయ్యాయి. తలుపు దగ్గర కూర్చున్న క్లర్క్ నుండి పెద్ద అధికారి వరకు ఒకే తీరుగా మారి పోయిన ప్రవర్తన.. "పైసా లేనిదే పని కదలదు" అనే దుస్థితి. ప్రజల ఆవేదన కాగితం లాగా పక్కన పడిపోతుంటే, లంచాల కవర్లు తలుపులు తీయిస్తు న్నాయి. ప్రభుత్వ కర్తవ్యాన్ని మరచి అడ్డదారుల్లో సంపాదనకు బానిసైన ఉద్యోగులు, నిజమైన ధర్మాన్ని పక్కన పెట్టారు. సేవా ప్రమాణం ఇచ్చిన రోజు గుర్తుండదు కానీ, లాభం ఇచ్చే మార్గమే వారికి ప్రమాణమైపోయింది. ఇలాంటివారి వల్ల ప్రజల నమ్మకం ప్రభుత్వంపై క్రమంగా కరిగిపోతోంది. నిజాయితీగా పనిచేసే కొందరు ఉద్యోగుల ప్రతిష్ట కూడా మట్టిలో కలుస్తోంది. ఒక ఉద్యోగి తనలో తాను ప్రశ్నించుకోవాలి: "నా ప్రయాణం ఎటువైపు? ధర్మం వైపు అడుగు వేస్తున్నానా? లేక అధర్మం వైపు జారిపోతున్నానా? నా ప్రమాణం ఎక్కడ? నా కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తిస్తున్నానా?"నియమ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగి కర్తవ్యాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి, సమయపా లన పాటించాలి, సమానత్వంతో వ్యవహరించాలి. అవినీతికి దూరంగా ఉండాలి, బాధ్యతాయుతంగా ఉండాలి. కానీ ఇవన్నీ కాగితాల్లోనే మిగిలిపోయాయి. కార్యాలయాల్లో జరిగేది మాత్రం విరుద్ధం. సమయానికి రావాల్సిన ఉద్యోగి గంటల తరబడి అలస్యంగా వస్తాడు. పనిని వెంటనే పరిష్కరించాల్సింది గాని "రేపు రా" అని మళ్లీ మళ్లీ పంపేస్తాడు. లంచం ఇచ్చినవారి ఫైల్స్నే ముందుకు నెడతాడు. ప్రజల సమస్యలపై శ్రద్ధ చూపకుండా లంచాల పై దృష్టి పెడతాడు. ఫలితంగా కార్యాలయాలు ప్రజాస్వామ్య గుడులు కాకుండా లంచాల బజార్లుగా మారిపోయాయి. ప్రజల గోసల కంటే లంచాలే ముఖ్యం అయిన ఈ పరిస్థితి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తోంది. ప్రజలు నమ్మకంతో కార్యాలయాలకు వస్తారు. ఆ నమ్మకాన్ని ఉద్యోగులు నిలబెట్టాలి. కానీ ఆ నమ్మకాన్ని వంచించి పైసా కోసం అధర్మపు మార్గంలో నడిస్తే, ఒకరోజు ప్రజల శాపం తప్పదు. పదవి శాశ్వతం కాదు, కుర్చీ ఎప్పటికీ ఉండదు. కానీ ప్రజల నమ్మకం కోల్పోయిన మచ్చ మాత్రం జీవి తాంతం మిగిలిపోతుంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలే ప్రధానమని ఉద్యోగి మరిచిపోకూడదు. ప్రజాసేవే ప్రమాణమని ఉద్యోగి గుర్తుంచుకోవాలి. నిన్ను నమ్మి నీ ముందు వరసల్లో నిలబడి వేచి ఉన్న రైతు, వృద్ధురాలు, విద్యార్థి నీ చేతుల్లో న్యాయం పొందాలని ఆశపడు తున్నారు. వారిని వంచించడం అంటే నీ ప్రమాణాన్ని త్రోసిపుచ్చడమే. ప్రజల గోసలు విని పరిష్కరించడమే ఉద్యోగ ధర్మం. లంచాలు తీసుకొని పనులు చేయడం దోపిడీ. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలా?లేకశాశ్వతంగా చెడ్డపేరు తెచ్చుకోవాలా? నిర్ణయం ఉద్యోగుల చేతుల్లోనే ఉంది.ఓ ఉద్యోగి నీ ప్రయాణం ఎటువైపు? ధర్మం వైపా? లేక అధర్మం వైపా? నీ ప్రమాణం ఎక్కడ? నీ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో పాటిస్తున్నావా? ఆలోచించు, అడుగు వెయ్యి, నువ్వు నిజాయితీగా నిలిస్తే ప్రజలు నీకే వందనం చేస్తారు. నువ్వు అధర్మం వైపు నడిస్తే ప్రజలు నిన్ను తిడతారు. నీ నిర్ణయం నీ చేతుల్లోనే ఉంది సేవా ధర్మమా? లేక దోపిడీ మార్గమా?





# టంగుటూరు దర్గాలో ఘనంగా 469వ ఉరుసు మహోత్సవం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి



**నందలూరు,మేజర్ న్యూస్ :** టంగుటూరు గ్రామంలోని శ్రీ హజరత్ ఖాదర వల్లి దర్గా ప్రాంగణంలో 469వ ఉరుసు మహోత్సవం ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డిని ఉరుసు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు బ్యాండ్ బాజాల నడుమ భారీ బాణసంచా పేలుస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గ్రామం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.మేడా విజయ శేఖర్ రెడ్డి అడుగు పెట్టిన ప్రతి చోట ప్రజలు హర్షోత్సాహాలతో స్వాగతం పలికారు.గ్రామ వీధుల్లో అడ్డం తొక్కలేవన్నట్టుగా జనాలు ఆయన చుట్టూ చేరి పలకరింపులతో తమ అభిమానాన్ని తెలియజేశారు.ఎవరి దగ్గరికి వెళ్లినా ఆప్యాయంగా పలకరిస్తూ,ప్రతి ఒక్కరి సమస్యలు, అభిప్రాయాలు ఆత్మీయంగా విన్న మేడా విజయ శేఖర్ రెడ్డి గారు చివరికి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దేశ అభివృద్ధి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ పురోగతికి సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్న మంత్రి నారా లోకేష్, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మరిన్ని విజయాలు సాధించాలని ఖాదర్ వల్లీ దయ కోరుతూ ఆయన దర్బార్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రాంతం నలు మూలలనుండి వేలాదిమంది భక్తులు, సందర్శకులు ఉరుసు మహోత్సవానికి పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. టంగుటూరు దర్గా చరిత్ర, ఉరుసు ప్రత్యేకతలు,భక్తుల విశ్వాసం గురించి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా వివరించారు.శతాబ్దాలుగా ఇక్కడ నిర్వహించే ఉరుసు సామరస్యానికి,శాంతికి, సౌహార్దానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు.అనంతరం టంగుటూరు నివాసులు షేక్ ఖజామియా మనవడు షేక్ మన్సూర్ వారి స్వగృహం వద్ద మేడా విజయ శేఖర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో సత్కరించి వారి కుటుంబ సభ్యులుతో అప్యాయంగా పలకరించారు.మహోత్సవం మొత్తం భక్తుల నినాదాలు, ప్రత్యేక ప్రార్థనలు, ఖైదీలు,బాణసంచా ప్రదర్శనలతో సందడిగా సాగింది. కమిటీ సభ్యులు భక్తులకు అన్నసత్కారం, ఏర్పాట్లతో సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో నందలూరు మండల మాజీ ఎంపీపీ భువన బోయిన లక్ష్మీ నరసయ్య,టంగుటూరు ఎంపీటీసీ భువన బోయిన పెంచలయ్య,టిడిపి పార్టీ నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య,టిడిపి మహిళా నాయకురాలు షేక్ షర్మిల,ఏం,ఎస్, ఖాదర్ వలీ,చుక్క వెంకటేష్, నీటి సంఘం అధ్యక్షులు అల్లబకాష్,ముస్లిం కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ నిజాం,ఓబిలి ముస్లిం కమిటీ సెక్రటరీ ఖాదర్ వలీ, బక్షు సాబ్,గౌస్ పీర్,ఎమ్మార్పీఎస్ నందలూరు మండల అధ్యక్షులు కొండయ్య,ఎల్లమ్మరాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి,టిడిపి దళిత నాయకుడు సాతపల్లి వెంకీ, టంగుటూరు హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
1 డిసెంబర్ 2025

# తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సీఐ డి శ్రీనివాసులు

■ మండల ప్రజలు లోతట్టు ప్రాంతాల పట్ల జాగ్రత్త ■ టిడిపి నాయకులు రాజు కుంట నరసింహ



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావిత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు, వంకలు, చెరువులు, విద్యుత్ స్తంభాలు లోతట్టు ప్రాంతాల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందుబాటులో పోలీసు శాఖ ప్రజలకు అన్నివేళలా ఉంటుందని రైల్వే కోడూరు రూరల్ సీఐ డి శ్రీనివాసులు, వెల్లడించారు. ఆదివారం, తుఫాను కారణంగా సీఐ, ట్రైనీ ఎస్ఐ, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ఎల్లమ్మరాజు చెరువు, రాజు కుంట చెరువు, కోడూరు ,చిట్వేలి, ప్రధాన రహదారి వద్ద ఉన్న గొట్టిమా ను కోన, ప్రవాహిత ప్రాంతాలను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని అందుబాటులో పోలీస్ శాఖ ఉంటుందని ప్రజలకు ధైర్యం గా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా ప్రవాహిత ప్రాంతాల ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఎదురైన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలు నాయన కోరారు. విద్యుత్ స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న కాలవలు వంకలు, నదులు వంటి వాటి దగ్గర ప్రజలు వెళ్లకుండా ఉండడం మంచిదన్నారు. ఎటువంటి సంఘటన తలెత్తిన ఆయా గ్రామ ప్రజలు వెంటనే పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి సమస్యను తెలపాలని ప్రజలకాయన వివరించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువుల వద్ద జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. అనవసరంగా తుఫాను కారణంగా బయటికి రావద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు ప్రజలకు ఎదురైతే అందుబాటులో ఉంటానని ఆయన వెల్లడించారు. కూటమి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకున్నామని ప్రజలు ఏ సమయానైనా ఇబ్బంది కలిగినట్లయితే సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దశ దిన కర్మకు హాజరైన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం చంద్రాజు గారి పల్లి సంగరాజు కృష్ణంరాజు గారి దశ దిన కర్మకు హాజరై పుష్పాంజలి ఘటించిన రాజంపేటఅసెంబ్లీటిడిపిఇన్చార్జ్చమర్తిజగన్‌మోహన్ రాజు ఈ కార్యక్రమంలో ప్రమీల హాస్పిటల్ డాక్టర్ బలరామరాజు గ, సుండుపల్లి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మరియు మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు, శివరాం నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ బెల్లాల రమణయ్య, బిజెపి నాయకులు మహేష్ రాజు,యువ నాయకులు కిరణ్ నాయుడు, సుండుపల్లి సింగిల్ విండో డైరెక్టర్ సురేష్ నాయుడు, టిడిపి నాయకులు చంద్రమౌళి, వరుణ్, రెడ్డి శేఖర్ రాజు, నాగేశ్వరరాజు,రమణ, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ పోటీ ఫైనల్‌లో చిత్తూరు జట్టు విజయం



**కలికిరి మేజర్ న్యూస్:** ఆదివారం జరిగిన హ్యాండ్ బాల్ ఫైనల్ పోటీలో అండర్ 14 చిత్తూరు జట్టు అత్యుత్తమ ప్రతిభ సాధించి వైజాగ్ జట్టును ఓడించి కప్పు గెలుచుకుంది.కలికిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్ అండర్ 14 పోటీలలో బాలుర విభాగంలో వైజాగ్ జట్టుతో 9-6 గోల్స్ తేడాతో చిత్తూరు జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో ప్రకాశం జిల్లా జట్టుతో 3-6 గోల్స్ తేడాతో కృష్ణా జిల్లా జట్టు విజేతగా నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రెడ్డివారి యోగేష్ రెడ్డి, జెఎన్టియు అసిస్టెంట్ డైరెక్టర్ శివ ప్రసాద్, కొత్త మంచూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ పాల్గొని విజేత జట్టుకు బహుమతులు అందించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి హ్యాండ్బల్ పోటీ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని జట్టులు పోటా పోటీగా విశేష ప్రతిభ కనబరిచాయని వాటిలో రెండు జట్లు కు కప్పు వరించిందని అన్నారు. మూడు రోజులపాటు కలికిరిలోజరుగుతున్న పోటీలకు సహకరించిన పెద్దలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, స్టేట్ అబ్జర్వర్ వెంకటేశ్వరరావు, ఎస్‌జి ఎఫ్ సెక్రెటరీ ఝాన్సీ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీఎఫ్ సెక్రటరీ శివ ప్రసాద్, పిడి జెడ్ పి హెచ్ ఎస్ కొత్త మంచూరు మరియు సీనియర్ పిడిఎస్ మరియు పిఈటిలు పాల్గొన్నారు.

# వేగవంతంగా పియంఏవై నమోదు కార్యక్రమం



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రెడ్డి వారి యోగేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులకు ఇండ్లు నమోదు కార్యక్రమం వేగవంతంగా జరిగింది. నమోదుకు చివరి రోజు కావడం, గత రెండు మూడు రోజులుగా సర్వర్ సమస్య రావడంతో చాలా మంది అర్హులు దరఖాస్తు చేసుకోక ఇబ్బందులు పడ్డారు. యోగేష్ రెడ్డి చొరవతో హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ రెడ్డి సహకారం తో కలికిరి పంచాయతీ పరిధిలో ని' కే 4 సచివాలయం' సిబ్బంది తో రెండు రోజులపాటు సెలవు రోజైనా ఆదివారం కూడా నిర్విరామంగా పని చేసి అర్హుల ఇంటి వద్దకు వెళ్లి పి ఎం ఏ వై పథకం కింద ఇండ్లు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బావాజీ, రెడ్డప్ప, శివ, మహేష్ , కంప్యూటర్ ఆపరేటర్ ద్వారక,పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

■ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి జాఫర్ ■ ముస్లిం మైనారిటీ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి ■ ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిసి జాఫర్



**రామాపురం, మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనారిటీల రాజ్యాంగబద్ధ హక్కులు, సామాజిక భద్రత, విద్యా-ఆర్థిక పురోగతిని నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి జాఫర్ అన్నారు ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గ ఇన్సాప్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల దేశంలో రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న వివక్షాత్మక ఘటనలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, మరియు సమాజంలో పెరుగుతున్న అసహనం మైనారిటీల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని ముస్లిం మైనారిటీ సమాజం రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు, సమాన అవకాశాలు,మత స్వేచ్ఛ, విద్యా-ఆర్థిక సహకారం పొందడంలో అడ్డంకులు అడ్డంకులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం అందించాల్సినపథకాలు,ప్రత్యేక నిధులు, విద్యావకాశాలు, హౌసింగ్, హెల్త్, స్కాలర్‌షిప్‌లు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు,. మైనారిటీ సంక్షేమ శాఖ నిధులను పెంచి, పారదర్శకంగా వినియోగించాలి. ప్రతి జిల్లాలో మైనారిటీ హెల్ప్ సెంటర్ మరియు లీగల్ ఎయిడ్ సపోర్ట్ ఏర్పాటుచేయాలి.. ముస్లిం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పాఠశాల-కాలేజీలలో ప్రత్యేక కోచింగ్ సదుపాయాలు ఇవ్వాలి.ముస్లిం మైనారిటీలకు ఉద్యోగాలలో, స్వయం ఉపాధి పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి. మైనారిటీ ప్రాంతాల్లో రోడ్లు, నీరు, విద్యుత్, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలి. సమాజంలో ద్వేషం, వివక్ష, హింస ప్రేరేపించే అంశాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ముస్లిం మహిళలకు విద్యా%-%ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి.ముస్లిం మైనారిటీ సమాజం అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధిలో అంతర్భాగం. సమానత్వం, సహకారం, సామా జిక న్యాయం కోసం ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ముస్లిం మైనారిటీల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ఇన్సాఫ్ సంఘం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఇన్సాబ్ సంఘం అన్నమయ్య జిల్లా నిర్మాణబాధ్యులుసిద్దిగాళ్ళశ్రీనివాసులు, ఇన్సాప్ నియోజకవర్గ నాయకులు నవాజ్, అస్లాం, ఫజల్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల రాజ్యాంగబద్ధ హక్కులు, సామాజిక భద్రత, విద్యా-ఆర్థిక పురోగతిని నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి జాఫర్ అన్నారు ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గ ఇన్సాప్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల దేశంలో రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న వివక్షాత్మక ఘటనలు, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, మరియు సమాజంలో పెరుగుతున్న అసహనం మైనారిటీల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయని ముస్లిం మైనారిటీ సమాజం రాజ్యాంగం ఇచ్చిన మౌలిక హక్కులు, సమాన అవకాశాలు, మత స్వేచ్ఛ,విద్యా-ఆర్థిక సహకారం పొందడంలో అడ్డంకులు అడ్డంకులుఎదుర్కొంటున్నారని ప్రభుత్వం అందించాల్సిన పథకాలు, ప్రత్యేక నిధులు, విద్యావకాశాలు, హౌసింగ్, హెల్త్, స్కాలర్‌షిప్‌లు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు,. మైనారిటీ సంక్షేమ శాఖ నిధులను పెంచి, పారదర్శకంగా వినియోగించాలి. ప్రతి జిల్లాలో మైనారిటీ హెల్ప్ సెంటర్ మరియు లీగల్ ఎయిడ్ సపోర్ట్ ఏర్పాటు చేయాలి..ముస్లిం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పాఠశాల-కాలేజీలలో ప్రత్యేక కోచింగ్ సదుపాయాలు ఇవ్వాలి. ముస్లిం మైనారిటీలకు ఉద్యోగాలలో, స్వయం ఉపాధి పథకాలలో ప్రాధాన్యత కల్పించాలి. మైనారిటీ ప్రాంతాల్లో రోడ్లు, నీరు, విద్యుత్, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలి. సమాజంలో ద్వేషం, వివక్ష, హింస ప్రేరేపించే అంశాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.ముస్లిం మహిళలకు విద్యా-ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలి.ముస్లిం మైనారిటీసమాజంఅభివృద్ధిరాష్ట్రఅభివృద్ధిలో అంతర్భాగం. సమానత్వం, సహకారం, సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీల హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ఇన్సాప్ సంఘం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఇన్సాబ్ సంఘం అన్నమయ్య జిల్లా నిర్మాణ బాధ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఇన్సాప్ నియోజకవర్గ నాయకులు నవాజ్, అస్లాం, ఫజల్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతా ర్యాలీలో కదం తొక్కిన జనసైనికులు

■ ఏపీఐఐసీ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ కి ఘనసన్మానం ■ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఉప్పొంగిన అభిమానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏపీఐఐసీ డైరెక్టరుగా నియమితులైన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్,రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్అలాగే దశాబ్దంపాటు తన వెంట నడిచిన జనసేన నాయకులు వీర మహిళలు జనసేనానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి ఆదివారం మదనపల్లి పట్టణంలో కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏపీఐఐసి కార్యాలయం నుండి ప్రారంభమై మద నపల్లి పురవీధుల మీదుగా ర్యాలీ నిర్వహిం చారు.ఇందులో భాగంగా జనసేన పార్టీ నాయ కులు అమర నారాయణ,సద్దికూటి హరినాథ్,భవ్య కిషోర్ మరియు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో నూతనంగా ఏపీఐఐసీ డైరెక్టరుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన మైఫోర్స్ మహేష్‌ని గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి డాక్టర్ మైఫోర్స్ మహేష్ అందించిన నిస్వార్థమైన సేవలకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తగిన ప్రాధాన్యత కల్పించారన్నారు.గతంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారని,ఆయన సమర్థతను గుర్తించి ఏపీఐఐసి డైరెక్టరుగా బాధ్యతలు అప్పగించడం శుభపరిణామ మన్నారు. మైపోర్స్ మహేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ తనను ఏపీఐఐసీ డైరెక్టరుగా నియమించిన ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,తనకు అన్నివిధాలా సప ాకరించిన జన సైనికులు,వీరమహిళలకు కృత జ్ఞతలు తెలియ జేసుకుంటున్నానన్నారు.పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభి స్తుందని, ఇందుకు తానే నిదర్శనమ న్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తాన న్నారు. అదేవిధంగా జనసైనికులు,వీర మహిళలకు అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని,తిరుపతి జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన నాయకులు పీలేరు నియోజకవర్గ జనసేన నాయకులు నక్క గోపీనాథ్, సుధాకర్,తంబళ్లపల్లి నియోజకవర్గం జనసేన నాయకులుమల్లికార్జున,సందీప్‌రెడ్డి,మధు రాయల్, నాగేంద్ర మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా జయసింధూర్ ఎంటర్టైన్మెంట్స్ 35వ వార్షికోత్సవ వేడుకలు

■ విజయ ప్రస్థానంలో భాగస్వాములైన వారందరికీ ఘనసన్మానం ■ సంస్థ వ్యవస్థాపకులు సొప్పరం రాజేశ్వరరావుపై ప్రశంసలు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లికి చెందిన ప్రముఖసంగీతసంస్థజయసింధూర్ ఎంటర్టైన్మెంట్స్ యూట్యూబ్ ఛానల్ 25 లక్షల సుబ్స్క్రైబెర్స్ తమ 35 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని ఆదివారం పట్టణంలోని శ్రీదేవి గార్డెన్స్ నందు ఘనంగా జరుపుకుంది.ఇందులో భాగంగా సంస్థ వ్యవస్థాపకులు సొప్పరం రాజేశ్వరరావు మరియు ఆయన కుమారుడు హేమంత్ తమ 35 ఏళ్ల సంగీత ప్రస్థానంలో కీలకమైన పాత్ర పోషించిన ప్రముఖ గీత రచయితలు,సంగీత దర్శకులు, గాయనీ గాయకులను సన్మానించారు.ఈ వేడుకలో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్స్ రాము,సింధు,గీత రచయితలు మద్దివేని శ్రీనివాసులు,సంగీత దర్శ కులు కేఎల్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తమ సంగీత యాత్రను మరింత విస్తరించి ,భారతీయ సంగీత రంగంలో మరింత విజయాలను సాధించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.కళాకారులను ఆయా విభాగాల్లోఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా



జయసిందూర్ ఎంటర్టైన్మెంట్స్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు తమ సంగీత ప్రయాణంలో కీలకమైన పాత్ర పోషించిన ప్రముఖ గీత రచయితలు,సంగీత దర్శకులు,గాయనీ గాయకులను ఘనంగా సనా ్మనించింది.ఈ సందర్భంగా వారు తమ సంగీత యాత్రను మరింత విస్తరించి,భారతీయ సంగీత రంగంలో మరింత విజయాలను సాధిం చాలనే సంకల్పం వ్యక్తం చేశారు.ఈ ఉత్సవంలో జయ సింధూర్ ఎంటర్టైన్మెంట్స్ మేనేజ్‌మెంట్ ప్రతి నిధులు అన్నివిభాగాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుతూ ఈ 35 ఏళ్ల ప్రస్థానంలో భాగస్వా ములైన ప్రతికళాత్మక ప్రగతి కోసం తమ కృతజ్ఞతలను తెలిపారు.వారి పాటలు, స్వరాలు ,బాణీలు,సంగీత నిర్మాణాలు ఈ సంస్థను ప్రేక్షకుల హృదయాల్లో విశేషస్థానంకల్పించాయి.ఈసన్మాన కార్యక్రమంలో జయసిందూర్ ఎం టర్టైన్మెంట్స్ మేనేజ్‌మెంట్ తన 35ఏళ్లవిజయవంతమైనప్రయాణంలోభాగ స్వాము లైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గెనికల సుబ్బారావుకు డాక్టరేట్

అభినందించిన యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేస్తున్న గెనికల సుబ్బారావుకు మిజోరం రాష్ట్రంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వారు డాక్టరేట్ పట్టాను అందచేసినట్టు మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, మిజోరాం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము నుండి పిహెచ్‌డి డిగ్రీ పొందినట్లు,అక్కడే పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనుమోయ్ ఘోష్ పర్యవేక్షణలో డిజైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ ఎలక్ట్రోమాగ్నెటిక్ అబ్జార్బర్స్ ఫర్ మైక్రోవేవ్/టెరా హెడ్జ్ అప్లికేషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ పట్టాను అందజేసినట్లు ఆయన అన్నారు.గెనికల సుబ్బారావును యూనివర్సిటీ ఫౌండర్ మరియు ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,విభాగాధిపతి,అధ్యాపకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.



# ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

- చివరి రోజు మొక్కలు నాటిన ఆదిత్య విద్యార్థులు




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజ నీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగిసింది.చివరి రోజైన ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ ఏడురోజుల ప్రత్యేక శిబిరంలో కంప్యూటర్ విద్యపై అవగాహన,ప్రభుత్వ పథకాలపై వివరణ,సైబర్ క్రైమ్స్ అవగాహన,డ్రగ్ ఫ్రీ అవగాహన,ఉచిత కంటి పరీక్ష శిబిరం వంటి పలు సేవా కార్యక్రమాలనువిజయవంతంగానిర్వహించినందుకుగ్రామపెద్దలు, గ్రామ స్తులు ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను అభినందించారు.క్యాంప్ ముగింపు కార్యక్ర మంలోకళాశాలడైరెక్టర్‌డాక్టర్‌ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపల్‌డాక్టర్ పి.రాయు డు పాల్గొని విద్యార్థుల సేవా భావాన్ని ప్రశంసించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌వై.అరుణ్‌కుమార్‌రెడ్డిమాట్లాడుతూఈశిబిరంద్వారాగ్రామ అభివృద్ధి ,పర్యావరణ పరిరక్షణ,ప్రజలలో సామాజిక అవగాహన పెంపు లక్ష్యంగా అనేకకార్యక్రమాలుచేపట్టామని తెలిపారు.గ్రామస్తులు కూడా ఈ సేవాకార్యక్ర మాలకుసహకారం అందిస్తూ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల కృషిని అభినందించారు.

# పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి

ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి



**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని పాత నేరస్తులకు ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఆదివారం ఉదయం ఆయన మండలంలోని రౌడీషీటర్లు, డేకాయిట్లు, సస్పెక్ట్ లను పోలీస్ స్టేషన్కు పిలిపించి సత్ప్రవర్తన కలిగి ఉండాలని, భవిష్యత్తులోఎలాంటి నేరాలకు పాల్పడరాదని, పాత నేరస్తులు అందుబాటులో ఉండాలని ఎక్కడైనా నేరాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్ బాషా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా జరిగిన గురజాడ వర్ధంతి వేడుకలు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** సంఘసంస్కర్త, మహాకవి గురజాడ వెంకట అప్పారావు 110వ వర్ధంతి వేడుకలు రాజంపేటలో ఘనంగా జరిగాయి. తెలుగు భాషా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక జవుళీ బజారులో గల సరస్వతి విద్యా మందిరంలో ఈ వేడుకలు జరిగాయి.సమితి జిల్లా సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకటరమణ, మండల శాఖ అధ్యక్షులు బొట్టా రామచంద్రయ్య నాయుడు, తెలుగు ఉపాధ్యా యులు పి. శ్రీనివాసులు, పి.ఎల్.ఎన్.వి. ప్రసాదరావు,పి. నరేంద్ర కుమార్ లు ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాహిత్యానికి వేగుచుక్క వంటి వాడు గురజాడ అని కొనియాడారు.తెలుగు సాహిత్యంలో తన అమూల్యమైన రచనల ద్వారా సమాజ పరివర్తన కోసం పరితపించిన మహానుభావుడని పేర్కొన్నారు. గురజాడ అప్పారావు సమాజంలోని దురాచారాలను తన కలం అనే కత్తితో రూపుమాపారన్నారు.ఈయన రచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా ఉన్నాయన్నారు.ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు.



## పెట్రోల్ లీకై చెలరేగిన మంటలు,దగ్ధమైన కారు

– తృటిలో తప్పిన పెను ప్రమాదం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని కదిరి రోడ్డు నందు గల రాయలసీమ స్కూల్ సమీపంలో ఆదివారం పెట్రోల్ లీకై సాంట్రో కారు దగ్ధమైంది.అప్రమత్తమై కారులోని వారు దిగివేయడంతో పెను ప్రమాదం తప్పింది.చూస్తుండగానే కారు క్షణాల్లో దగ్ధమైంది.ఈ సంఘటనలో కారు నడుపుతున్న కురవంకకు చెందిన రఘునాథ్ అతని సోదరి శ్రీదేవికి ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు.విషయం తెలుసుకున్న పోలీసులు,ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.

## రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీకి సిద్ధం..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో రబీ పంటకు గాను 330 కే సిక్స్ రకం సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలు వచ్చినట్లు గ్రామ వ్యవసాయ అధికారులు సురేష్, రెడ్డి శేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవో రమణ కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ బోర్లు, ప్రాజెక్ట్ ఆయకట్టు లోని పాస్ బుక్ లు ఉన్న రైతులకు త్వరలో పంపిణీ చేపడతామని చెప్పారు. రబీలో ఆరుతడి పంటల సాగు చేసే రైతులు సబ్సిడీ విత్తనాల కోసం మంగళవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లికి చల్ల పోత



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలోని అయ్యవారిపల్లిగ్రామంలోగ్రామస్తులందరూకలిసిశ్రీగంగమ్మతల్లికి భక్తిశ్రద్ధల తో చల్ల పోసుకున్నారు. గ్రామ పెద్ద రాజీపోయిన రాజయ్య మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలందరూ చల్లగా ఉండాలని, గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఇంటి నుండితమపాత్రలోతెచ్చినచల్ల గంగమ్మకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అడివినరసింహులు,గ్రామప్రజలు,మహిళలు పెద్దఎత్తునభారీగా పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచన

వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉన్న ప్రజలందరికీదిత్వాతుఫాన్ కారణంగా జిల్లా కలెక్టర్ వారు పాఠశాలలకు సోమవారంశెలవు దినంగా ప్రకటించింది. వర్షం నేపథ్యంలో నియోజక వర్గంలోనిప్రతిగ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలు, పాడైన బావులు గుంతలు ఉన్నవాటిదగ్గరకుపిల్లలను పోనీయకుండా భయబ్రాంతులతో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు.ఈ కారణంగా ఈ దిత్వా తుఫాను ప్రభావం వల్ల నియోజకవర్గ ప్రతి పల్లెలోను వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని వాగులు వంకలు దగ్గర పిల్లలు, వృద్ధులతో అప్రమత్తంగా ఉండాలని వైసీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి సూచించారు.

# ఆయుష్ వైద్యవిధానాన్ని అమల్లోకి తీసుకురావడం శుభపరిణామం

■ వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి కృతజ్ఞతలు ■ బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆయుష్ వైద్య విధానాన్ని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద ఆయుష్ వైద్యాన్నితీసుకొనివచ్చిప్రజలకునాణ్యమైన చట్టబద్ధమైన ఆయుష్ వైద్య విధానం తీసుకు రావడం శుభ పరిణామమని బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సొసైటీ కాలనీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో బీజేపీ నాయకులు,మెడికల్ ప్రాక్టీషనర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్, విజ యభారతి అధినేత డాక్టర్ ఎన్.సేతు, రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, బిజెపి సీనియర్ నాయకులు బర్నేపల్లి రవి కుమార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పీపీపీ విధా నంలో మెడికల్ కాలేజీలు అనుబంధ ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వాధీనంలో ఉండేటట్లు చేయడం, 70 శాతం పడకలుపేదవారికి కేటాయించడం పూర్తిగా ఉచితంగా ఔట్ పేషెంట్ సేవలను అం దించడం, ఆరోగ్య రంగంలో పూర్తిగా విప్లవాత్మక మార్పులు తీసుకొని వచ్చి మదనపల్లి వైద్య కళాశాల మీద ప్రత్యేక దృష్టి నిలిపి కార్పొరేట్ వైద్యాన్ని మదనపల్లి ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుబాటులో తీసుకొని వచ్చే విధంగా కృషిచేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలుతెలిపారు.పిపిపి విధానంలో చేపట్టనున్న ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర కేబినెట్ 6 ప్రధానమైన నిర్ణయాలను తీసుకుందన్నారు.ఈ కళాశాలలకు కేటాయించిన భూములను ఎటువంటి వాణిజ్యపరమైన,వైద్యేతర కార్యక్రమా లకు వినియోగించరాదని కేబినెట్ స్పష్టం చేసింది.ఈ భూముల్లో 625 పడకల ఆసుపత్రి,150 యుజి మరియు 24 పీజీ సీట్లతో కూడిన కాలేజీ నిర్మాణం,వసతి గృహాలు,బోధన మరియు ఇతర సిబ్బంది నివాసాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని క్యాబినెట్ తెలిపింది.వీటితో పాటు భవిష్యత్తు అవసరాల మేరకు దంత వైద్య కళాశాలలు,నర్సింగ్ కళాశాలలు,టెలీమెడిసిన్ కేంద్రాలు,శిక్షణ కేంద్రాలు,ఆయుష్ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చని కేబినెట్ నిర్ణయించిందన్నారు.ఈ అదనపు అభివృద్ధి చర్యల ద్వారా వచ్చే ఆదాయంలో 3 శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని,పిపిపి విధానంలో ఆయా ఆసుపత్రుల నిర్వహణ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఆయా కాలేజీలకు సంబంధించిన బోధనాసుపత్రుల్లో ప్రస్తుతం పనిచేస్తున్న వైద్య మరియు ఇతర సిబ్బంది జీతాలను రెండేళ్ల పాటు ప్రభుత్వమే భరిస్తుందని పీపీపీ భాగస్వాములు సొంత ఆసుపత్రులను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పట్టే సమయాన్ని బట్టి పిపిపి విధానం కింద కొత్త ఆసుపత్రుల నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రస్తుతం నడుస్తున్న బోధనాసుపత్రులు తిరిగి ప్రభుత్వ పరిధిలోకి వస్తాయన్నారు. నియమ,నిబంధలన మేరకు ఆయుష్ సేవలను అందించాల్సి ఉండడం తో ఈ సేవలకు మరింత విస్తృతమైన ఆదరణ లభించే అవకాశ మేర్పడుతుం దన్నారు. బాధ్యతాయుతంగా ప్రైవేట్ ఆయుష్ ఆసుపత్రుల్ని నిర్వహించే దిశగా ఈ చట్టసవరణ ఎంతగానో తోడ్పడుతుందని ఆయన స్పష్టం చేశా

# వారపుసంతలో కానరాని కనీస వసతులు

– అవస్థలు పడుతున్న ప్రజలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట పట్టణం లో వారపు సంత నిర్వహించే ప్రాంతంలో కనీస వసతులు కల్పించకపోవడంతో ప్రజల అవస్థలు పడుతున్నారు.కూరగాయలు కొనుగోలు కోసం మండలంలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వస్తుంటారు.ముఖ్యంగా మరుగుదొడ్లు లేకపోవడంతో వ్యాపారులు,సంతకు వచ్చే ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారు.ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ నిర్వాహకులకు సంవత్సరానికి గుత్త రూపంలో ఐదు లక్షల వరకు ఆదాయం వస్తున్న కూడా మరుగుదొడ్లు నిర్మించకపోవడం బాధాకరమన్నారు.వర్షం పడితే తల దాచుకోవడానికి షెల్టర్లు కూడానిర్మించకపోవడంవిడ్డూరంగా ఉం దన్నారు. గతంలో ఒక్కసారి ప్రతిపాదించామని చెప్పారు కానీ ఇంతవరకు మరుగుదొడ్లు నిర్మిం చడానికి కార్యాచరణ దాల్చకపోవడం ఏమిటని పలువురు ప్రజలు అభిప్రాయపడ్డారు.బి.కొత్తకోట పట్టణం బీసీ కాలనీకి చెందిన బావజాన్ మాట్లా డుతూ చినుకు పడితే చిత్తడి చిత్తడిగా మారి పోవడం అదేవిధంగాఎండాకాలంలోతీవ్రఎండలు కాయ డంతోప్రజలుతీవ్రఇబ్బందులు పడుతు న్నారు.నగర పంచాయతీకి ఆదాయం చేకూర్చే వారపు సంతలో కనీసం ప్రజలకు ఇబ్బందులు లేకుండా కర్ణాటక ప్రాంతంలో మాదిరి రేకులతో అలంకరించిపోవడంతో ఎండకు,వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.దీనిపై నగర పంచాయతీ కమిషనర్ స్పందించి నిలువ నీడఉండేలా రేకులైన వేపించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బీసీ కాలనీకి చెందిన బావజాన్ కోరారు.

# ఆయాలకు పెండింగ్ మూడు నెలలు జీతాలు వెంటనే చెల్లించాలి

ఏఐటియుసి నరసింహులు




**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు మూడు నెలలు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి కొంతమందికి నాలుగు నెలలుజీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వము వెంటనే చర్య తీసుకుని స్కూల్ ఆయాలకు జీతాలు వెంటనే చెల్లించాలి ఏఐటిసి ప్రధాన కార్యదర్శి కే. నరసింహులు డిమాండ్ చేశారు.స్కూలు ఆయాలు పిల్లల ఆరోగ్యానికి వాళ్లు శ్రమిస్తున్న పనులకు బాత్రూములు కావచ్చు చెత్తాచెదారం కావచ్చు అన్ని శుభ్రం చేస్తూ చెమటోడ్చి ఎనిమిది గంటలు పని చేస్తూ చాలీచాలని జీతాలతో రోజుకు 200 చొప్పున ఇస్తున్న ఈ గవర్నమెంట్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే ఆయాలకు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అనుగుణంగా కనీస వేతనం 18000 ఇవ్వాలని అలాగే చాలీచాలని జీతాలతో బతుకులు జీవనం సాగిస్తున్నారని అలాంటి వాళ్లకు ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి మానుకొని వాళ్లకున్న ఖర్చులు లెక్క ప్రకారం కనీస వేతనం 18000 ఇవ్వాలని పిల్లలను కూడా చదివించుకోలేని పరిస్థితుల్లో సక్రమమైన పోషణ లేక ఆ పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు . ప్రభుత్వం వెంటనే నెల నెల సక్రమంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ ఏఐటిసి అనుసంధానం కాబట్టి వీఎఫ్ఓ మిగితాటి సౌకర్యాలు కల్పిస్తూ వారిని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద తీసుకొని వాళ్ళు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గవర్నమెంట్ వాళ్లకు యూనిఫారం మంజూరు చేయాలని అలాగే ఐడెంటి కార్డులు వాళ్లే ఇవ్వాలని వాళ్ళని కూడా ఒక కార్మికులుగా గుర్తించాలని అలా లేని వెడల పోరాటాలకు సిద్ధమవుతారని ప్రభుత్వాలను నిలదీస్తారని పోరాట ఫలితంగా ఆఫీసర్ బంద్ చేస్తామని అలా జీవన సాగిస్తూ కార్మికుల ఆవేదన గవర్నమెంట్ గుర్తించి సకాలంలో ప్రభుత్వ పాఠశాల ఆయాలకు న్యాయం చేయాలని ఎంఈఓ అని అడిగితే డిఓ ని అడగండి అన్నారు.డిఓని అడిగితే ఎంఈఓ ను అడగండి అంటున్నారు .ఈ ఆయాల జీతాలు ఎటువైపు పోతున్నాయో అర్థం కాలేదు ఎందుకు గవర్నమెంట్ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నది ఈ నిర్లక్ష్యానికి పోరాటాలకు సిద్ధమవుతోంది పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల చట్టాలు అమలు చేయాలి అలా చేయని యెడల అన్ని పాఠశాలలో పనిచేస్తున్నా ఆయాలు చలో విజయవాడ కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నాము.కావున ప్రభుత్వం గుర్తించి వాళ్లకు వెంటనే న్యాయం చేయాలని ఏఐటీ యు సి మేము కోరుతున్నాముఈ కార్యక్రమంలో స్కూలు ఆయాలు జిల్లా కార్యదర్శి డి యశోద ప్రధాన కార్యదర్శి కె నరసింహులు ,ధనమ్మ ,రమాదేవి రెడ్డమ్మ భారతమ్మ సుమతి తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లి ప్రాంత ప్రజలకు వైసిపి నాయకులు క్షమాపణ చెప్పాలి

■ జిల్లా ఏర్పాటు ఆ పార్టీ నాయకులకు ఇష్టపడడం లేదు ■ ధ్వజమెత్తిన తెలుగుదేశం పార్టీ నాయకులు,మహిళా నేతలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** గత వైసిపి పాలనలో మదనపల్లిను జిల్లాగా ప్రకటించకుండా రాయచోటి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు చేయడంలో వైసీపీ నాయకుల పాత్ర క్రియాశీలకంగా ఉందని,నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం మదనపల్లిను జిల్లాగా ప్రకటించడంతో నిన్న జరిగిన మున్సిపల్ సమావేశంలో ధన్యవాదాల తీర్మానానికి అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సభ నుంచి వెళ్లిపోయిన వైసీపీ నేతల తీరుపై తెలుగుదేశం నేతలు మండిపడ్డారు. ఆదివారం బెంగళూరు బస్టాండులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం నేతలు కౌన్సిలర్ తులసీ రామకృష్ణ,ఆర్.జె.వెంకటేష్,పోతబోలు సుధాకర్,మాజీ కౌన్సిలర్ పులి మహాలక్ష్మి,మాజీ కౌన్సిలర్లు నీలకంఠ,రాధ,మోడెం సిద్ధప్పలు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర కలిగిన మదనపల్లి జిల్లాగా చేయకుండా గత పాలకులు మదనపల్లి ప్రాంత పది లక్షల మంది ప్రజల మనోభావాలను కాలరాస్తూ రాయచోటి జిల్లాగా ప్రకటించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత నారా లోకేష్ సారథ్యంలో మదనపల్లి జిల్లాగా ప్రకటించడంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాత్ర క్రియాశీలకమని కొనియాడారు. అనంతరం 20 వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ మున్సిపల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు కనీసం జిల్లా ఏర్పడినందుకు ధన్యవాదాలు తీర్మానాన్ని కూడా లెక్క చేయకుండా సభ నుండి వెళ్లిపోవడం బాధాకరమని,వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేవలం కాలక్షేపానికి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నారని,ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యేకి సహకరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. వైకాపా నాయకుల తీరు ఎవరు హర్షించారని,వారి విధానాలు ఇలాగే కొనసాగితే ఆ పార్టీ భూస్థాపితం కాక తప్పదన్నారు. జిల్లా ఏర్పడ్డాక అభివృద్ధి అన్నది అందరికీ సమానంగా అందుతుందని వైసిపి నాయకులు తెలుసుకోవాలని సూచించారు. జిల్లాను స్వాగతించకపోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలుస్వామి,కె.వి.నాగరాజు,మాజీకౌన్సిలర్ బాబు నాయుడు,తలకాయల శీన,విజయమ్మ,జాఫరున్నిషా,నాగమణి,చిన్న మహేష్,చల్లా,ఇక్బాల్,భావన బాబ్జి,బిల్డర్ రామకృష్ణ,ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి, పెద్దసంఖ్యలోతెలుగుదేశంకార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు దిత్వా తుఫాన్ కారణంగా పాఠశాలలకు సెలవు...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు దిత్వా తుఫాను కారణంగా సోమవారం ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు ఎంఈఓ వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వర్షాలకారణంగావిద్యుత్తుపట్ల జాగ్రత్తలు పాటించాలని,పిల్లలుప్రాజెక్టులు,చెరువులు,కుంటలు, కాలువలు, నీటిపరివాహక ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, తడిసిన పాడుపడిన గోడల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రుల ద్వారా సందేశం పంపాలని సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు



**ఒంటిమిట్ట ,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట సిద్ధవటం మండల పరిధిలో వాతావరణ మార్పులు బలమైన గాలులు భారీ వర్షాల హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ప్రజలకు తెలిపారు. ప్రజలు భయపడవద్దు జాగ్రత్త పడండి లోతట్టు ప్రాంతాలు బలహీన ఇల్లులు వర్షపు నీరు నిలిచే చోట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముందస్తుగా కొన్ని కొన్ని గృహాలు తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆయన తెలిపారు. తుఫాను కారణంగా మాత్రమే కాకుండా తీవ్ర చలిగాలులు వల్ల సైతం ప్రజల ఆరోగ్యానికి భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఉదయం రాత్రి వేళల్లో అనవసరంగా బయటికి రావద్దు అన్నారు వృద్ధులు చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా గోరువెచ్చని నీరు త్రాగాలని జలుబు దగ్గు జ్వరము ఉంటే వెంటనే ఆసుపత్రులకు సంప్రదించాలని చెట్ల క్రింద విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడరాదు అన్నారు. పెన్నా నది తీర ప్రాంతాల ప్రజలు చేపల వేటకు వెళ్ళొద్దనినదిలో దిగువద్దని అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# ఇరుగు పొరుగువారి హక్కులు

జమాయితలే ఇస్లామీ హింద్- ధార్మిక సభ విజయవంతం




**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట స్థానిక ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం 1జమాఅతే ఇస్లామి హింద్ అధ్వర్యంలో పొరుగుఅ వారి హక్కులు, దేశ వాసుల హక్కులు, తల్లి దండ్రుల హక్కులు, అనే అంశం మీద ధార్మిక సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాకడప జిల్లా ఇందాదుల్ల హుస్సేనీ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ .. దివ్య ఖురాన్ ని ఉద్దేశించి మొహమ్మద్ ప్రవక్త బోధించిన అంశాలలో ముఖ్యమైనవి మన ఇంటిలో పరిశుభ్రత మనకు ఇష్టమైతే పొరుగువారి పరిశుభ్రతపై కూడా దృష్టి పెట్టాలి. అలాగే మన ఇంటిలో అల్లరి మనకు నచ్చకపోతే, పొరుగంటి వారి కోసం కూడా అల్లరిని ఇష్టపడకూడదు. మన ఇంటిలో దుర్భాషలాడడాన్ని మనం ఇష్టపడకపోతే, పొరుగువారి కోసం కూడా ఇష్టపడకూడదు, అలాగే ఈ కాలంలో స్వర్గం పెరిగిపోవడంతో ప్రజలకు తమ తమ ప్రయోజనాలే ముఖ్యమ య్యాయి, పొరుగు వారి గురించి ఆలోచించే వారే కరువయ్యారు. ప్రైవసీ పేరుతో దూరాలు పెరిగిపోయాయి సందేహాలు అనుమానాలు పెరుగుతున్నాయి దీనివల్ల మనసులో, ఒంటరితనం, భయాందోళనలు, అస్థిరతులు పెరుగుతున్నాయి. సామాజిక బంధాలు బలహీనమవుతున్నాయి. పరస్పర సహకారం, స్నేహ భావాలుకోర పడుతున్నాయి. మనమంతా మంచివారుగా మారితే – పొరుగు మంచిదవుతుంది. పురుగు మంచిదైతే సమాజం మంచిదవుతుంది. సమాజం మంచిదైతే దేశం మంచిదవుతుంది . మనం మన దేశాన్ని అంతా కలిసికట్టుగా ఉండే దేశంగా, ప్రేమ ఆప్యాయతలను పంచే దేశంగా , విద్వేషాలు, వైష మ్యాలకు తావులేని దేశంగా శ్రేయో సుఖాలకు నిలయమైన దేశంగా, జాగా నీరతితో కూడిన, నిస్వార్ధ చిహ్నానికి నిలయమైన దేశంగా మార్చుదాం ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ మోహిద్దీన్, గౌస్ పీర్, గుర్రంకొండ అజం అలీఖాన్, ఖాజా పీర్, ఫాతిమా కౌసర్, రాజంపేట జమాత్ సభ్యులు సాదక్, అబ్దుల్లా, మహమ్మద్ అధి, సాదక్ అలీ, షేక్ మొహమ్మద్, షేక్ మస్తాన్, షేక్ చాన్ బాషా, అల్లా బకాష్, జమీల్ భాష, కమల్ భాష, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అధికార ప్రతినిధి మండల అధ్యక్షుడు ఆహ్వానం మేరకు ఇంటికి విచ్చేసిన ఇంచార్జ్ చమర్తి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు సుండుపల్లి పర్యటనలో భాగంగా విచ్చేసిన సందర్భంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చప్పిడి మహేష్ నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు రమేష్ నాయుడుల ఆహ్వానం మేరకు సుండుపల్లి మండల కేంద్రంలోఉండే స్వగృహానికి చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు. ఇన్చార్జికి చప్పిడి సోదరులు శాలువాను కప్పి సాదరంగా ఇంటిలో కి ఆహ్వానించారు. అనంతరంరాజంపేటఇంచార్జ్ జగన్మోహన్ రాజుగారు మండల పరిస్థితులపై చప్పడి సోదరులను అడిగి తెలుసుకున్నారు. అలాగే దిత్వా తుఫాన్ ప్రభావం వల్ల మండల ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేవిధంగా చూసుకోవాలని అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడుకి తెలియజేశారు. అంతరం ఇన్చార్జ్ జగన్ మోహన్ జెరికోన కాలవల విషయంపై అలాగే రాయచోటి రాయవరం డబుల్ రోడ్డు పూర్తయ్యాలా చేసిమండలప్రజలరుణం తీర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ టీడీపీ మండల అధ్యక్షులు శివ కుమార్ నాయుడు, నియోజవర్గ బిజెపి నాయకులు మహేశ్వర్ రాజు, టిడిపి మండల మైనార్టీ నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అబాకస్ మ్యాస్ పోటీలలో వశిష్ట చైతన్య పాఠశాలల ప్రతిభ

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ స్థాయిలో మలేషియా దేశంలో నిర్వహించిన ప్రపంచ దేశాల విద్యార్థులు పాల్గొన్న విశ్వం ఎద్యు టెక్ ల్యాబ్ హైదరాబాద్ వారు నిర్వహించిన అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీ పరీక్షలలో వశిష్ట, చైతన్య పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ రెడ్డయ్యరాజు తెలిపారు. నాలుగవ తరగతి విద్యార్థి పృథ్వి ఇంటర్నేషనల్ గజ్మ కంపీటీషన్ అవార్డును మరియు థర్డ్ ప్రైజ్ సాధించినందుకు హైదరాబాద్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో విశ్వం ఎడుటెక్ ల్యాబ్స్ హైదరాబాద్ డైరెక్టర్ ప్రసాద్ , సతీష్ బాబు పృథ్వి అను విద్యార్థి భారతదేశం తరుపున థర్డ్ ప్రైస్ సాధించినందుకు విద్యార్థి పృథ్విని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కొండూరు రెడ్డయ్య రాజు విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మరియు అబాకస్ ఉపాధ్యాయురాలు నాగవేణిని మరియు రాయలసీమ విశ్వం ఎద్యుటెక్ ల్యాబ్ మేనేజర్ మరియు అబాకస్ ట్రైనర్ నాగార్జున ని అభినందించారు. ఈ సందర్భంగా వశిష్ట చైతన్య పాఠశాలల కరస్పాండెంట్ డాక్టర్ కొండూరు రెడ్డయ్య రాజు భారతదేశం తరపున పృథ్వి అనే విద్యార్థి కష్టపడి ఇంటర్నేషనల్ గజ్మా కంపిటేషన్ అవార్డును మరియు వరల్డ్ స్థాయి థర్డ్ ప్రైజ్ ను సాధించినందుకు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని, ఉపాధ్యాయులను అభినందించారు.



## శ్రీ నల్ల గంగమ్మదేవి సన్నిధిలో సాయినాథ్..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం కాలువపల్లి గ్రామం భాళ్లవారిపల్లిలో ఆదివారం శ్రీ నల్ల గంగమ్మదేవి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో తంబళ్ళపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పోతుల సాయినాథ్ ములకలచెరువు మండలం కేంద్రం నుండి కాలవపల్లి మీదగా ఎన్ పి కుంట పోవు దారి మార్గంలో సిసి ప్రాజెక్టు ఏరు వర్షాకాలంలో దాటలేకపోతున్నారు దీని వల్ల నాలుగు గ్రామాలకు రాకపోకలు ఇబ్బంది పడటంతో ప్రజలుతో కలిసి ఏరులో నడిచి వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకున్నరు.అధికారులతో మాట్లాడి త్వరలో ఏరుపై బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేస్తానని మాట ఇచ్చారు.మీకు ఏ సమస్య వచ్చిన నేను ముందుంటాను అని బరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలువపల్లి గ్రామం జనసేన పార్టీ ఆదర్శ్,గౌతం నంద, సీనియర్ నాయకులు పూజారి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి మార్జోల్ల సుదర్శన్, జగడం అనిల్, తోట చంద్రమోహన్, మల్లెం నాని అర్జున్,రాకేష్, నాగేంద్ర, మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీరమహిళలు పాల్గొన్నారు.

## క్విజ్ విజేతలకు బహుమతుల పంపిణీ

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మానవతా టి సుండుపల్లి వారి నెలవారి సమావేశంలో ఈనెల 20వ తేదీన నిర్వహించిన క్విజ్ పోటీలో విజేతలైన వారు మొదటి బహుమతి రాయవరం వై వై ర్ ఉన్నత పాఠశాల 2000 రూపాయలు రెండవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ తిమ్మసముద్రం తెలుగు ఉన్నత పాఠశాల 1500 రూపాయలు మూడవ బహుమతి జడ్పీహెచ్ఎస్ తిమ్మసముద్రం ఉర్దూ ఉన్నత పాఠశాల వెయ్యి రూపాయలు దాత మహబూబ్ బాషా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ గంగిరెడ్డి కన్వీనర్ కృష్ణంరాజు కో కన్వీనర్ నాగేశ్వర ప్రెసిడెంట్ లక్ష్మయ్య నాయుడు సెక్రటరీ అము నాయక్ ఆర్థిక కార్యదర్శి నరసింహ సీనియర్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి హరికుమార్ సుబ్రహ్మణ్యం శంకర్ నాయక్ ఆరిఫుల్ల ఇంకా దాదాపు 50 మంది పైన మానవతా సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈ నెలలో చేసిన కార్యక్రమాలు మరియు వచ్చే నెలలో చేపట్ట బోయే కార్యక్రమాల గురించి చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.



## గిరిజన కాలనీలో సివిల్ రైట్స్ డే నిర్వహించిన తహశీల్దార్ స్పందన



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి, గ్రామంలో యానాది కాలనీలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని తాహసిల్దారు స్పందన ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్ కుమార్, పర్యవేక్షణలో జరిగింది. ఆదివారం, గిరిజన కాలనీలో జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ స్పందన ,మాట్లాడుతూ అధికారులతో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశం పౌర హక్కులు రాజ్యాంగ హామీలు, అన్యాయ వివక్ష నివారణ ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాల వంటి అంశాలపై గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇటువంటివాటిపైవాటిపరిష్కారానికి తగిన చర్యలు తీసుకుని మీకు ప్రభుత్వం తరఫున బాసటగా నిలుస్తామని తాసిల్దార్ స్పందన ,గిరిజనులకు హామీ ఇచ్చారు. ప్రతి పౌరుడు సమాన హక్కులు గౌరవం న్యాయం పొందే హక్కు కలిగి ఉండాలన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది అనిఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంగయ్య, పోలీస్ సిబ్బంది ఆ గ్రామ రెవిన్యూ సిబ్బంది, గిరిజన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## గురివిరెడ్డి ఫ్యామిలీ వారిచే అయ్యప్ప స్వామి భక్తులకు 15 రోజులు సాయంత్రం పూట బిక్ష

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గత 15 రోజుల నుండి ఈరోజు వరకు గురివిరెడ్డి ఫ్యామిలీ వారిచే మన అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతీ రోజూ సాయంత్రం అయ్యప్ప భక్తులకు మరియు విచ్చేసిన భక్తులకు భిక్ష(200 నుండి 250 మందికి) ఏర్పాటు చేసి చివరిగా పడి పూజ ఏర్పాటు చేసి (సుమారు రెండు లక్షల రూపాయలు వరకు సొంత నిధులతో) దిగ్విజయంగా జరిపించినందులకు గానూ శ్రీ చీతిరాల రామానుజం రంగనాయకమ్మ ట్రస్ట్ కార్య నిర్వహణ అధ్యక్షులు మోపూరు వెంకటసుబ్బయ్య మరియు కార్యదర్శులు గణేష్, సత్యనారాయణకు చిరు సత్కారం చేయడం జరిగింది.



## బిసిఆర్ పెన్షన్ కానుక పంపిణీ

**పెనగలూరు, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలంలో వితంతువులకు బిసిఆర్ తన సొంత నిధులతో పింఛన్ రాని వారికి పింఛన్ పంపిణీచేస్తున్నారు నెలనెలఒకటో తేదీన నేరుగా వాళ్ళఇంటి దగ్గరికి చేరుస్తు న్నారు ఒకటో తేదీ ఆదివారంఅయినా జోరు వర్షం అయినప్పటికీ తన అను చరులతో పంపిణీ చేయడంచాలా సంతోషకరమని వితంతువులు తన సంతో షాన్ని వ్యక్తం చేశారు. కోలమురళి బిసిఆర్అనుచరులు పాల్గొన్నారు.



# దిత్వా తుఫాను హెచ్చరిక

- ఒంటిమిట్ట మండలంలో అప్రమత్త చర్యలు
- గ్రామగ్రామాన పర్యటించిన ఎంపీడీవో సుజాత
- ఒంటిమిట్ట.గంగల చెరువు వద్ద బండ్ పరిశీలన
- ప్రజలకు ముందస్తు భరోసా



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** దిత్వా తుఫాను ముప్పు మంటలా మండుతున్న వేళ.. ప్రభుత్వం కదిలింది – అధికారులు స్పందించారు . ఒంటి మిట్ట మండల పరిధిలో వాతావరణ మార్పులు, బలమైన గాలులు, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో విస్తృత స్థాయి అప్రమత్త పర్యటన జరిగింది. నరసన్నగారి పల్లి, పెన్నా పేరూరు, గంగ పేరూరు, చిన్న కొత్తపల్లి, రాచగుడిపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ పర్యటనలోఈ ఓ పి ఆర్ డి శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, చెరువు చైర్మన్ కే. వెంకటరమణ, టిడిపిసీనియర్ నాయకులు కే. బొబ్బిలి రాయుడు, క్లస్టర్ కో–కన్వీనర్ కే. సుబ్బరాయుడు, పి. వెంకటేశు,పి.శ్రీనివాసులు, ఎస్. కొండయ్య తదితరులు పాల్గొని అధికార యంత్రాంగానికి తోడ్పడ్డారు. గ్రామాల్లో ప్రజలతో ముఖాముఖి – భయపడొద్దు.. జాగ్రత్తపడండి" గ్రామస్తుల మధ్యకు వెళ్లి మాట్లాడిన ఎంపీడీవో సుజాత, మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం మీ వెంటే ఉంది. కానీ జాగ్రత్త తప్పనిసరి" అని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, బలహీన ఇళ్లు, వర్షపు నీరు నిలిచే చోట్లను గుర్తించి, అవసరమైన చోట ముందస్తుగా ఖాళీ చేయాలని, కొన్ని గృహాలను తాత్కాలికంగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సూచనలు చేశారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేని ప్రాంతాల్లో తక్షణమే చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోటు చేసుకుని, గ్రామ సచివాలయాల ద్వారా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.చిన్న కొత్తపల్లి వద్ద గంగల చెరువు – కీలక పరిశీలన పర్యటనలో చిన్న కొత్తపల్లి సమీపంలోని గంగల చెరువు ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది.నీటి మట్టం, గట్టు బలం, బండ్‌పై ఏర్పడిన ప్రవాహాన్ని అధికారులు పరిశీలించారు. "కలిసివచ్చిన వర్షం వరమైతే..అదుపు తప్పితే ముప్పే" అని స్పష్టం చేశారు.బండ్‌పై ఎలాంటి బలహీనత కనిపించినా వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని చెరువు చైర్మన్ కే. వెంకటరమణకు సూచించారు. చలి గాలుల ముప్పుమరోప్రమాదంతుఫానుకారణంగా మాత్రమే కాకుండా తీవ్ర చలి గాలుల వల్ల సైతం ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఎంపీడీవో హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ముఖ్య సూచనలు: ఉదయం, రాత్రి వేళల్లో అనవసరంగా బయటకు రావద్దు వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు తప్పనిసరిగా గోరువెచ్చని దుస్తులు ధరించాలి వేడి నీరు, గోరువెచ్చని ఆహారం తీసుకోవాలి జలుబు, దగ్గు, జ్వరం ఉంటే వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలి చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర నిలబడరాదు పశువులను చలి గాలుల నుంచి రక్షించేలా గదుల్లో ఉంచాలి "తుఫాను కంటే... ఆ తర్వాత వచ్చే చలి ఇంకా ప్రమాదకరం" అని ఆమె హెచ్చరిక జారీ చేశారు. ప్రజలే ప్రథమ ప్రాధాన్యం – అధికారులు స్పష్టం గ్రామస్తులవిన్నపాలను విన్న అనంతరం ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ "ప్రజల భద్రత కన్నా మాకు పెద్ద పని లేదని అన్నారు"అత్యవసర పరిస్థితుల్లో వినియోగిం చేందుకు హెల్ప్‌లైన్ నెంబర్లు, తాత్కాలికఆశ్రయకేంద్రాలవివరాలను అంద జేశారు. తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు మండలాన్నినిరంతరంపర్యవేక్షిస్తామని అధికారులు స్పష్టంచేశారు."విపత్తువచ్చిన తర్వాత కాదు.. ముందేమేల్కొన్నపాలన–అదేనిజమైన పాలన"దిత్వా ముప్పు వేళ ఒంటిమిట్ట మండలంలో జరిగిన ఈ ముందస్తు చర్యలు ప్రజల్లో ధైర్యం నింపాయి.

## ఘనంగా కంచన శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**సుండుపల్లి, మేజర్‌న్యూస్** : కువైట్ దేశం ఫరవానియా నౌషాద్ హోటల్ నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రియ శిష్యుడు గల్ఫ్ జనసేన జాతీయకన్వీనర్ అయిన కంచన శ్రీకాంత్ జన్మదిన వేడుకలను కువైట్‌లో ఉన్న జనసైనికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కువైట్‌లో ఉన్న ప్రవాసాంధ్రులు కులమతాలకు పార్టీలకు అతీతంగా అందరూ పెద్దఎత్తున పాల్గొని వారు ఎంతగానో అభిమానించే సౌమ్యుడు మృదుస్వభావి స్నేహశీలి సేవా గుణం కలిగిన వ్యక్తి అందర్నీ ఆప్యాయంగా పలకరించి తమ అభిమాన నాయకుడు అయిన గల్ఫ్ జనసేన జాతీయ కన్వీనర్ అయిన కంచన శ్రీకాంత్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం అతిథుల సమక్షంలో భారీ కేకు కటింగ్ చేశారు. అంతే కాకుండా వచ్చిన అతిథులకు సన్మానాలతో పాటు మంచి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికికువైట్లోఉన్నకంచన శ్రీకాంత్ మిత్ర బృందంసభ్యులఆహ్వానం మేరకు పాల్గొన్నసుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్ (ఎన్నారై టీడీపీ)వారి మిత్ర బృందం సభ్యులు రషీదా,నరసింహ,సాయి బాబా,నగేష్ బలరాం,జిలాన్,మూర్తి,జబీర్,రాజు,శివ,జలీల్,సదాశివ,అర్షద్,టీడీపీ పాల ఏకిరి అధ్యక్షుడు శ్రీహరి నాయుడు, తదితర ప్రముఖులు హాజరయ్యారు.

